**- రంగులు వెలిసిపోయిన గోడలు.. శిథిలా అవస్థలో ఉన్న భవనాల మధ్య .. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

**- స్కూల్ అభివృద్ధి నిధులు ఎక్కడ..? ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?**

**- విద్యార్థుల భవిష్యత్తుపై గ్రామ ప్రజల తీవ్ర ఆవేదన**

**జనసముద్రం న్యూస్ జనవరి 02**

**అనంతపురం జిల్లా,**

రాప్తాడు మండలంలోని ప్రసన్నాయపల్లి గ్రామంలో ఉన్న ప్రసన్నాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దయనీయ స్థితి గ్రామ ప్రజలను కలవరపెడుతోంది. ఈ పాఠశాల భవనానికి గత 15 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా కొత్తగా రంగులు వేయని పరిస్థితి నెలకొని ఉందని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫోటోలలో స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా,పాఠశాల భవనాల గోడలపై రంగులు పూర్తిగా వెలసి పోయి,కొన్నిచోట్ల ప్లాస్టింగ్ కూలిపోతూ,పైకప్పులపై తేమ, సీపేజ్, పచ్చులు ఏర్పడిభవనం శిథిలావస్థలోకి వెళ్లిపోయినట్లు దర్శనమిస్తోంది.తరగతి గదులలోకి ప్రవేశించాలంటే విద్యార్థులు భయపడే పరిస్థితి ఉందని, వర్షాకాలంలో పైకప్పుల నుంచి నీరు  పడే స్థితి ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. బయట నుంచి చూస్తే ఇది పనిచేస్తున్న పాఠశాలా? లేక వదిలేసిన పాడుబడ్డ భవనమా? అనే అనుమానం కలిగే స్థాయిలో పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల గోడలపై విద్యార్థుల కోసం వేసిన బోధనా చిత్రాలు, అవగాహన రాతలు పూర్తిగా చెరిగిపోయి, పిల్లలకు ప్రోత్సాహం ఇచ్చే వాతావరణం పూర్తిగా నాశనమైందని గ్రామస్తులు అంటున్నారు. ఇటువంటి నిర్లక్ష్య వాతావరణంలో చదువుకోవడం వల్ల విద్యార్థులపై తీవ్ర మానసిక ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు విడుదల




చేస్తున్నప్పటికీ, ప్రసన్నాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వచ్చిన స్కూల్ ఫండ్స్ ఏమయ్యాయో గ్రామ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొని ఉందని వారు ప్రశ్నిస్తున్నారు.కనీసం పాఠశాలకు రంగులు వేయించే స్థాయిలో కూడా నిధులు వినియోగించకపోతే, విడుదలైన నిధులు ఎక్కడ ఖర్చవుతున్నాయన్న అనుమానాలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలే ప్రధాన ఆశ్రయం అని గ్రామ పెద్దలు గుర్తు చేస్తున్నారు. అలాంటి పాఠశాలను ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం అంటే విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడమేనని వారు విమర్శిస్తున్నారు.శుభ్రమైన, ఆకర్షణీయమైన వాతావరణం ఉంటేనే పిల్లల్లో చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందని, స్కూల్‌కు ఆనందంగా వచ్చే భావన కలుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.కానీ గత 15 ఏళ్లుగా ప్రసన్నాయపల్లి ప్రభుత్వ పాఠశాల విషయంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోతుందని, ప్రైవేట్ పాఠశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గుచూపే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు వెంటనే స్పందించిపాఠశాల భవనానికి కొత్తగా రంగులు వేయించే పనులు ప్రారంభించాలిభవన మరమ్మతులు తక్షణమే చేపట్టాలిగత 15 సంవత్సరాలుగా స్కూల్‌కు వచ్చిన నిధుల వివరాలను బహిర్గతం చేయాలిఫండ్స్ వినియోగంపై సమగ్ర విచారణ జరపాలనిగ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ రోజు తీసుకునే నిర్ణయాలే రేపటి తరం జీవితాలను నిర్ణయిస్తాయని, ఇకనైనా అధికారుల నిర్లక్ష్యానికి ముగింపు పలకాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ ప్రజలు